# రూ.3,900 కోట్ల సమీకరణ లక్ష్యంతో 7 ఐపీఓలు

## ఈ వారంలో మార్కెట్లోకి




**దిల్లీ:** ఈ వారంలో పబ్లిక్ ఇష్యూలు (ఐపీఓలు) వరుస కడుతున్నాయి. 7 కంపెనీలు రూ.3,900 కోట్ల నిధుల సమీకరణ లక్ష్యంతో రాబోతున్నాయి. టాటా టెక్, గాంధార్ ఆయిల్ వంటి ఐపీఓలు ఇటీవల కాలంలో మదుపర్లకు మంచి లాభాలు పంచిన నేపథ్యంలో మరిన్ని కంపెనీలు నిధుల సమీకరణకు వస్తున్నాయి. ముత్తూట్ మైక్రోఫిన్, మోతీ సన్స్ జువెలర్స్, హ్యాపీ ఫోర్జింగ్స్ వంటి 7 ప్రధాన (మెయిన్ బోర్డు) ఐపీఓలతో పాటు ఎస్ఎంఈ విభాగంలో మరో 4 కంపెనీలు (సహారా మారిటైమ్, ఎలక్ట్రోఫోర్స్, శాంతి స్పిన్‌టెక్స్, ట్రిడెంట్ టెక్‌ల్యాబ్స్) కూడా నిధులు సమీకరించనున్నాయి. ఆయా కంపెనీల ఐపీఓల వివరాలు..

| కంపెనీ | ఇష్యూ తేదీ | ధరల శ్రేణి (రూ.లో) | సమీకరణ (రూ.కోట్లలో) |
|---|---|---|---|
| హ్యాపీ ఫోర్జింగ్ | 19–21 | 808–850 | 1008 |
| ముత్తూట్ మైక్రోఫిన్ | 18–20 | 277–291 | 960 |
| ముఫ్తీ జీన్స్ | 19–21 | 266–280 | 550 |
| సూరజ్ ఎస్టేట్ | 18–20 | 340–360 | 400 |
| మోతీసన్స్ జువెలర్స్ | 18–20 | 52–55 | 151 |
| ఆర్‌బీజెడ్ జువెలర్స్ | 19–21 | 90–100 | 100 |
| ఆజాద్ ఇంజినీరింగ్ | 20–22 | 499–524 | 740 |